# CPR Awareness Programme

The programme commenced with a welcome address, followed by an introductory speech by **NSS Programme Officer Dr. V. Sri Hari Babu**, highlighting the importance of CPR training for students and the community.

**Mr. S. Ratna Sekhar** delivered an informative session on the **basics of CPR, emergency response steps, chest compressions, rescue breathing, and first-aid measures**. He demonstrated CPR techniques using training mannequins and encouraged students to participate in hands-on practice. The interactive session helped students understand the correct procedures to be followed during cardiac arrest, choking, and unconsciousness.

The CPR Training Programme organized by the NSS Unit of Usharama College was **highly beneficial and impactful**. The expert training provided by **Mr. S. Ratna Sekhar from Savasa Academy, Tirupati**, enabled students to learn critical life-saving skills. Such programmes contribute significantly towards building a safer and healthier society.









ఈనాడు
epaper.eenadu.net

## సిపిఆర్‌పై అవగాహన అవసరం

**తేలప్రోలు (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే :** గుండెపోటు రోగికి తక్షణమే సీపీఆర్ అందించడం ద్వారా జీవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ప్రిన్సిపల్ డాక్టర్ జీవీకేఎస్వీ. ప్రసాద్ అన్నారు. ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం, ప్రముఖ సీపీఆర్ ట్రైనర్ ఎస్. రత్నశేఖర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పలు అంశాలపై విద్యార్థులు, అధ్యాపకులకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. శ్రీహరిబాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Date : 31/01/2026 EditionName : ANDHRA PRADESH( AMARAVATI KRISHNA ) PageNo : 04

సాక్షి

## ఉషారామాలో సీపీఆర్‌పై విద్యార్థులకు శిక్షణ



**తేలప్రోలు(గన్నవరం):** ఉంగుటూరు మండలం తేలప్రోలులోని ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఆర్ ట్రైనర్ ఎస్.రత్నశేఖర్ ప్రాణరక్షణలో సీపీఆర్ ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...హఠాత్తుగా గుండెపోటుకు గురికావడం, శ్వాస ఆడక పోవడం వంటి అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ విధానం ప్రాణాలను కాపాడుతుందన్నారు. ప్రతిఒక్కరూ సీపీఆర్ విధానాన్ని నేర్చుకుని అవసరమైన సమయంలో ధైర్యంగా అమలు చేయాలని సూచించారు. అనంతరం ప్రాక్టికల్ డెమో ద్వారా విద్యార్థులకు సీపీఆర్ విధానంపై శిక్షణ ఇచ్చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకేఎస్వీ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్ డాక్టర్ వి. శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు.

31/01/2026 | Penamaluru | Page : 9
Source : https://epaper.sakshi.com/

S

ఆంధ్రప్రభ

## ఉషారామా కాలేజీ క్యాంపస్‌లో 'సీపీఆర్' శిక్షణ



**గన్నవరం, జనవరి 30(ఆంధ్రప్రభ):** హఠాత్తుగా గుండెపోటు, శ్వాస ఆడక పోవడం వంటి అత్యవసర పరిస్థితిలో సిపిఆర్ విధానం ప్రాణాలను కాపాడడంలో ఎంతో కీలకపాత్ర పోషిస్తుందని ప్రముఖ సి పి ఆర్ ట్రైనర్ ఎస్ రత్నశేఖర్ పేర్కొన్నారు. ఉషా రామా ఇంజినీరింగ్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల క్యాంపస్‌లో విద్యార్థులకు సీపీఆర్ పై అవగాహన కల్పించే శిక్షణ కార్యక్ర మాన్ని శుక్రవారం నిర్వహించారు. సీపీఆర్ ట్రైనర్ ఎస్. రత్నశేఖర్ విద్యార్థులకు ప్రాణ రక్షణలో సీపీఆర్ ప్రాధాన్యతను వివ రించారు. హఠా త్తుగా గుండెపోటు, శ్వాస ఆడకపోవ డం వంటి అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ విధా నం ప్రాణాలను కాపాడ డంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తుం దని తెలి పారు. ప్రతి ఒక్కరూ సీపీఆర్ పద్ధతిని నేర్చుకుని, అవసర సమ యం లో ధైర్యంగా అమలు చేయగలగాలని సూచించారు. ప్రాక్టికల్ డెమో ద్వారా విద్యార్థులకు సీపీఆర్ విధానాన్ని వివరించి, శిక్షణ అందిం చారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జివికెఎస్వి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం విద్యాభ్యాసంతోనే కాకుండా, సమాజానికి ఉపయోగపడే ప్రాణరక్షణ నైపుణ్యాలను కూడా అలవర్చుకోవడం చాలా అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మానవతా విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. వి. శ్రీహరి బాబు మాట్లాడుతూ, విద్యార్థుల్లో సేవాభావం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యం పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యమని చెప్పారు. ఈ క్రమంలో సీపీఆర్ వంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని వివరించారు.

31/01/2026 | Krishna | Page : 10
Source : https://epaper.prabhanews.com

≡ ABN ఆంధ్రజ్యోతి

## సీపీఆర్‌పై విద్యార్థులకు శిక్షణ

**ఉంగుటూరు, జనవరి 30 (ఆంధ్రజ్యోతి) :** హఠాత్తుగా ఒక వ్యక్తి గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు, శ్వాస తీసుకోని స్థితిలో ఉన్నప్పుడు వెంటనే ఆ చర్యలను పునరుద్ధరించి ఆ వ్యక్తి ప్రాణాలను కాపాడటంలో సీపీఆర్(కార్డియో పల్మనరీ రిససిటేషన్)విధానం ఎంతో కీలకపాత్ర పోషిస్తుందని ప్రముఖ సీపీఆర్ ట్రైనర్ ఎస్.రత్నశేఖర్ అన్నారు. తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సీపీఆర్ విధానంపై ప్రాక్టికల్ డెమోద్వారా అవగాహన కల్పించే శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్ మాట్లాడుతూ, చదువుతోపాటు సమాజానికి ఉపయోగపడే ప్రాణరక్షణ నైపుణ్యాలను కూడా విద్యార్థులు అలవర్చుకోవడం చాలా అవసరమని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.శ్రీహరిబాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం, మానవతావిలువలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే స్వభావం, సామాజిక బాధ్యతను పెంపొందించడమే లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తున్నామన్నారు.